పేదలను ఆదుకోవడమే లక్ష్యం

కడ్తాల్, మే 6 : నిరుపేదలను ఆదుకోవడమే రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు లక్ష్యమని కడ్తాల్ జడ్పీటీసీ, ట్రస్టు చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని సాలార్‌పూర్ గ్రామానికి చెందిన కాకునూరి సిలారీ, గాన్గుమార్ల తండాకు చెందిన బద్యానాయక్, కడ్తాల్ గ్రామానికి చెందిన రాయికంటి రాములమ్మ, మర్రిపల్లి గ్రామాని మహేశ్ వివిధ కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ సోమవారం ఆయా గ్రామాల్లోని స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. బాధితులను ఓదార్చి రాధాకృష్ణ ట్రస్టు తరపున ఐదు వేల చొప్పున రూ.20 వేలను అందజేశారు. అదే విధంగా కడ్తాల్ గ్రామంలో బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి రూ.5 వేలు, సాలార్‌పూర్‌లో ఎంపీటీసీ ప్రియ రూ.3 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, డైరెక్టర్ సేవ్యానాయక్, నాయకులు వీరయ్య, జంగయ్యగౌడ్, లాయక్‌అలీ, కృష్ణ, శ్రీకాంత్, శ్రీను, పాండు, మల్లేశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

కేఎస్ రత్నం.. చిల్లర రాజకీయాలు మానుకో

చేవెళ్లటౌన్, మే 6 : ఒకరి స్థాయి గురించి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంకు లేదని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి భీమ్‌భారత్ అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గురించి మాట్లాడే అర్హత రత్నానికి లేదని.. మరోసారి విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలని సూచించారు. నీవు ఎన్ని పార్టీలు మారావో అందరికీ తెలుసు అని.. ఎవరైనా ఎక్కడి నుంచైనా పోటీ చేయొచ్చని తెలుసుకుని మాట్లాడితే బాగుంటుంది.. లేకపోతే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

20 యేండ్ల జైలు శిక్ష

షాద్‌నగర్, మే 6 : ఫరూఖ్‌నగర్ మండలం కంపాసిపల్లి గ్రామానికి చెందిన చాకలి యాదయ్య అనే వ్యక్తికి 20 సంవత్సరాల జైలు శిక్షను షాద్‌నగర్ కోర్టు విధించిందని షాద్‌నగర్ పట్టణ సీఐ ప్రతాపలింగం సోమవారం తెలిపారు. అదేవిధంగా రూ.7 లక్షల జరిమానా చెల్లించాలని కోర్టు సూచించినట్లు పేర్కొన్నారు. నిందితుడు చాకలి యాదయ్యపై గత సంవత్సరం పోక్సో చట్టం కింద కేసులు నమోదయ్యాయని తెలిపారు.

కొందుర్గులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొత్తూరు మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మరోసారి మోసపోవద్దు

షాద్‌నగర్ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అధికార ప్రతినిధి దూదిమెట్ల బాల్‌రాజ్ , నాయకులు

- బీఆర్ఎస్ పోరాటంతోనే రైతు బంధు నిధులు
- బీఆర్ఎస్ అధికార ప్రతినిధి దూదిమెట్ల బాల్‌రాజ్‌యాదవ్
- మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్
- జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

షాద్‌నగర్, మే 6 : కాంగ్రెస్ మాయమాటలకు మరోమారు మోసపోవద్దని, అభివృద్ధి చేసిన ప్రభుత్వం, పార్టీ ఏదో గుర్తించి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎన్నికల ఇన్‌చార్జి దూదిమెట్ల బాల్‌రాజ్‌యాదవ్ ప్రజలను కోరారు. మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో సోమవారం షాద్‌నగర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు బంధు రాకుంటే బీఆర్ఎస్ పోరాటం చేసి రైతు బంధు నిధులు ఖాతాల్లో పడే విధం గా చర్యలు తీసుకుందని చెప్పారు. రైతు రుణమాఫీపై ప్రభుత్వానికే నమ్మకం లేదని, కాంగ్రెస్ చెప్పే మాటలను రైతులు ఎట్ల నమ్ముతారని ఆయన ప్రశ్నించారు. మతం పేరుతో రాజకీయాలు చేసే బీజేపీని తెలంగాణ ప్రజలు నమ్మలేరని, పాలమూరు ప్రజల సంక్షేమానికి పాటుపడిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. మన పక్షాన, మన కోసం పనిచేసే నాయకుడు మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపునకు కారు గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నటరాజన్, చీపిరి రవియాదవ్, జీటీ శ్రీనివాసు, జూపల్లి శంకర్, పిల్లి శేఖర్, రఘునాథ్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, భిక్షపతి, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి
- మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకుడు పని చేయాలని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ అన్నారు. కొందుర్గు మండలంలో నిర్వహించిన ఎన్నికల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌ను వారు నమ్మడం లేదని, కేంద్రంలో ఉన్న బీజేపీ పాలమూరు ప్రజలకు చేసిందేమీలేదన్నారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలనలో పల్లెలన్నీ సుభిక్షంగా ఉన్నాయన్నారు. నేడు ఆ పల్లెల్లో కరువు ఛాయలు అలుముకున్నాయని వాపోయారు. గ్రామాల్లో మంచి నీటి సమస్య అస్తవ్యస్తంగా ఉందని, పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. మన వాణిని పార్లమెంట్‌లో వినిపించాలన్న, మన పక్షాన పోరాటం చేయలన్నా ఎంపీగా మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలువాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్, రామకృష్ణ, సున్నాల శ్రీనివాసులు, రామగళ్ల సుందర్, ఆకుల మానయ్య, గోపాల్, అబ్దుల్‌కలాం, ప్రభుదాస్, సచిన్, లింగం, చంద్రశేఖర్, జగదీశ్వర్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ హవా

షాద్‌నగర్‌టౌన్ : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ హవా కొనసాగుతుందని షాద్‌నగర్ మున్సిపల్ కొందూటి నరేందర్ అన్నారు. మున్సిపాలిటీలోని 5వ వార్డు సోలిపూర్ గ్రామంలో సోమవారం వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలకు మోసపోయిన ప్రజలు సంతోషంగా లేరని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జీ.టీ శ్రీనివాస్, శ్రీనివాస్, నాయకులు చెట్ల నర్సింహ, పిల్లి శేఖర్, రాఘవేందర్‌రెడ్డి, రమేశ్‌యాదవ్, వెంకటేశ్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, నరేందర్, వెంకటేశ్, ప్రవీణ్‌కుమార్, రాజ్‌కుమార్, శ్రీహరి, పురుషోత్తం పాల్గొన్నారు.

షాద్‌నగర్‌టౌన్ : కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, నాయకులు

బీఆర్ఎస్ జోరు.. ప్రతిపక్షాల బేజారు

కొత్తూరు : బీఆర్ఎస్ నాయకుల ప్రచార జోరుకు ప్రతిపక్షాలు బెంబేలెత్తుతున్నాయి. కొత్తూరు మున్సిపాలిటీ, మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రతి ఇంటినీ జల్లెడ పడుతున్నారు. ప్రచారంలో భాగంగా కొత్తూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, బాతుక దేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు కొస్గి శ్రీనివాసులు, సోమ్లానాయక్, నాయకులు గోపాల్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బ్యాగరి సత్తయ్య, బాల్‌రాజ్, రాజ్యలక్ష్మి, దేశాల జైపాల్, జంగగళ్ల శివకుమార్, దామోదర్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, దేశాల భీమయ్య, పంపుల నరసింహా గౌడ్, రవినాయక్ పాల్గొన్నారు.

మండల పరిధిలోని గూడూరులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య, గ్రామ అధ్యక్షుడు సురేశ్ ముదిరాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

తప్పిదాలు జరగొద్దు

- కౌంటింగ్ సెంటర్ల ఏర్పాట్లను పరిశీలించిన రంగారెడ్డి కలెక్టర్ శశాంక

బండారి శ్రీనివాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో వీ.వీ ప్యాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ శశాంక

షాబాద్, మే 6 : లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి బండారి శ్రీనివాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ల ఏర్పాటును సోమవారం రిటర్నింగ్ అధికారి, రంగారెడ్డి కలెక్టర్ శశాంక పరిశీలించారు. చేవెళ్ల అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కూడా బండారి శ్రీనివాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలోనే చేపట్టనున్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల సెగ్మెంట్‌కు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో చేపట్టిన కమిషనింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లలో బ్యాలెట్ పేపరు, అభ్యర్థులకు కేటాయించబడిన గుర్తులను అమరుస్తున్న తీరును పరిశీలించారు. ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ కోసం ఈవీఎంలను సిద్ధంగా ఉంచాలని.. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వొద్దన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా కమిషనింగ్ జరిపించాలని సహాయ రిటర్నింగ్ అధికారులకు సూ చించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలన్నారు. చేవెళ్ల సెగ్మెంట్‌కు సంబంధించి చేవెళ్ల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట చేవెళ్ల ఆర్డీవో/ఏఆర్‌వో సాయిరాం, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూం పరిశీలన

ఇబ్రహీంపట్నం : యాదాద్రి భువనగిరి రిటర్నింగ్ అధికారి హనుమంత్‌కొండేబా సోమవారం గురునానక్ ఇంజినీరింగ్ కాలేజీలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ స్ట్రాంగ్ రూంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆర్డీవో అనంతరెడ్డితో పలువురు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూం వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు.

ఇబ్రహీంపట్నం : స్ట్రాంగ్ రూంను పరిశీలిస్తున్న యాదాద్రి కలెక్టర్

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

- మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: మక్తమాదారంలో ఉపాధి హామీ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్, మే 6 : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా సోమవారం కడ్తాల్, మక్తమాదారం గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ.. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో ప్రజలు లేరని తెలిపారు. ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు తప్పా ఏ హామీ అమలు కాలేదన్నారు. బీఆర్ఎస్ ఎప్పుడూ పేదలకు అండగా ఉంటుందని, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, ఎంపీటీసీ మంజుల, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, సులోచన, నాయకులు సాయిలు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ప్రచార హోరు.. బీఆర్ఎస్ జోరు

ఆమనగల్లు : బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయనకు మద్దతుగా మండలంలోని 13 పంచాయతీలతో పాటు ఆమనగల్లు మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎంపీటీసీ సభ్యుడు దోనాదుల కుమార్, కౌన్సిలర్ కమతం రాధమ్మ, బీఆర్ఎస్ సీనియర్ సయ్యద్ ఖలీల్, శ్రీనివాస్, అల్లాజీ, పరమేశ్, ఆంజనేయులు, వెంకటయ్య, మత్తయ్య, వెంకట్‌రెడ్డి , చంద్రూనాయక్, యాదగిరి, నాయకులు ప్రసాద్, వెంకటేశ్, గణేశ్, యాదయ్య, నరేందర్, సురేశ్, అశోక్, బాలరాజు, మహేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

మొయినాబాద్‌లోని ముర్తుజాగూడ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న అనంతరెడ్డి

మొయినాబాద్, మే6 : కాంగ్రెస్ ప్రభుత్వంపై అతి తక్కువ కాలంలోనే ప్రజల నుంచి వ్యతిరేకత మొదలైందని, ఆ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి అనంతరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా సోమవారం మండల పరిధిలోని చిలుకూరు, ఎద్దమంగళారం తదితర గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందే ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు జయవంత్, బద్దుల సుధాకర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి నర్సింహాగౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్‌లు ఎంఏ రావూప్, డప్పు రాజు, దారెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జీఎన్ రాజు, నాయకులు కుమ్మరి రాము, భిక్షపతిగౌడ్, పరమేశ్, నవీన్‌కుమార్, రమేశ్, తిరుపతిరెడ్డి, చెన్నయ్య, రాంచందర్, వెంకటేశ్, కాడిగల్ల భాస్కర్, శ్రీనివాస్‌యాదవ్, సుభాశ్ పాల్గొన్నారు.

న్యాలట, తల్లారం, దుద్దాగు గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం

చేవెళ్ల రూరల్ : బీఆర్ఎస్ నాయకులు మండల పరిధిలోని గ్రామాల్లో చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం మండల పరిధి న్యాలట, తల్లారం, దుద్దాగు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ.. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దొళ్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్‌లు లక్ష్మి, గూడెం సురేందర్, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మంగళి బాల్‌రాజ్, వ్యసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివనీలచింటూ, వ్యసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింహులు, సర్పంచ్‌ల సంఘం మాజీ మండల అధ్యక్షుడు శేరి శివారెడ్డి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు తోట శేఖర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి నిజాయితీ

మంచాల, మే 6 : ప్రభుత్వ ఉపాధ్యాయుడు నిజాయితీని చాటుకున్నాడు. మంచాల గ్రామానికి చెందిన కృష్ణ, అతడి భార్య స్వాతి ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేట్ దవా ఖానలో ఉన్న బంధువులను పరామర్శించి తిరిగి.. తమ గ్రామానికి ఆదివారం రాత్రి బైక్‌పై వెళ్తుండగా స్వాతి చేతిలో ఉన్న బ్యాగు రోడ్డుపై పడిపోయింది. అయితే అదే సమయంలో ఇబ్రహీంపట్నం నుంచి బైక్‌పై ఆరుట్లకు వెళ్తున్న ప్రభుత్వ ఉపాధ్యా యుడు జహీరుద్దీన్ రోడ్డుపై పడి ఉన్న బ్యాగును గమనించగా.. అందులో మూడు తులాల బంగారం, నగదు, ఇంటికి సంబంధించిన పత్రాలున్నాయి. ఆ పత్రాల ఆధారంగా అతడు నేరుగా మంచాలలో ఉన్న కృష్ణ ఇంటికెళ్లి ఆ బ్యాగును వారికి అప్పగించగా వారి ఆనంధానికి అవధుల్లేవు. ఆ టీచర్‌ను వారు అభినందించి..కృతజ్ఞతలు తెలిపారు.

అర్ధరాత్రి ఇండ్లల్లో చోరీ

ఆమనగల్లు, మే 6 : అర్ధరాత్రి మూడు ఇండ్లల్లో చోరీ జరిగిన ఘటన ఆమనగల్లు పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్ఐ బలరాం కథనం ప్రకారం.. మేడిగడ్డ గ్రామంలోని విస్లావత్ రమేశ్ కుటుంబ సభ్యులు ఆదివారం రాత్రి భోజనం చేసి మేడపై పడుకున్నారు. అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో కిందకొచ్చి చూడగా గుర్తు తెలియని వ్యక్తులు రమేశ్ ఇంటి తాళాలు పగులకొట్టి ఒకటిన్నర తులం బంగారం, కొంత డబ్బు చోరీ జరిగింది. అదే సమయంలో తండాలోని మరో రెండు ఇండ్లల్లోనూ దొంగలు పడ్డారు. విస్లావత్ వినోద్‌కుమార్ ఇంట్లో 10 తులాల వెండి పట్టీలు , కొంత నగదు, రాత్లావత్ సాలి ఇంట్లో తులం బంగారం, కొంత నగదు తస్కరణకు గురైనట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ చోరీ జరిగిన ఇండ్లను పరిశీలించారు.

జోరుగా ఇంటింటి ప్రచారం

ఇబ్రహీంపట్నం, మే 6 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీతో పాటు పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం, ఖానాపూర్, సీతారాంపేట్, శేరిగూడ గ్రామాల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు క్యామ మల్లేశ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

జీవితాల్లో వెలుగులు..

ఇబ్రహీంపట్నంరూరల్ : ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే పేద ప్రజల జీవితాల్లోకి వెలుగులు వస్తాయని బీఆర్ఎస్ జిల్లా నాయకులు రవణమోని జంగయ్య అన్నారు. ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా సోమవారం దండుమైలారం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఐలేశ్, నాయకులు జగదీశ్, జగన్, జంగయ్య, జగదీశ్వర్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

పెద్దఅంబర్‌పేట : బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని తారామతిపేట గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ప్రశ్నించే గొంతుక మల్లేశ్‌కు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోశిక నర్సింహ, చేగూరి కృష్ణ, వెంకటేశ్, బండారు బాలయ్య, మధు, సుదర్శన్, యాదయ్య, చేగూరి చంద్రశేఖర్, ఎండీ మతిన్, నరేశ్, రాము, శివరాం, అభిరామ్, నవీన్, భాను, ఉపేశ్ పాల్గొన్నారు.

నానక్‌నగర్‌లో..

యాచారం : మండలంలోని నానక్‌నగర్ గ్రామంలో భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా సోమవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ కందుకూరి రామచంద్రయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నారయ్య, నర్సింహ్మ, రాజు తదితరులున్నారు.

తారామతిపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

యాచారం: నానక్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

విస్తృతంగా ఓటరు చైతన్య కార్యక్రమం

- 20 చోట్ల ఓటర్లతో సంతకాల సేకరణ పాయింట్లు

ఇబ్రహీంపట్నం, మే 6 : స్వీప్ నిర్వహణలో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రెవెన్యూ అధికారులు విస్తృతంగా ఓటరు చైతన్య కార్యక్రమాలను చేపడుతున్నారు. తాను ఓటువేయటంతో పాటు మరి కొంత మందితో ఓటు వేయిస్తానని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. నియోజకవర్గంలో సుమారు 20చోట్ల ఓటర్లతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలుచోట్ల సెల్ఫీపాయింట్లను కూడా ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటింగ్‌శాతం పెంచేందుకు అధికారులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో ఇబ్రహీంపట్నం తహసీల్దార్ సునీత ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటును వేయటంతో పాటు తోటి వారితో కూడా ఓటు వేయించేందుకు కృషి చేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైందని, తమ ఓటు హక్కును నచ్చిన వారికి వేసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓటరు చైతన్య కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ సునీత

పిడుగుపడి ఆవులు మృతి.. స్నేహితుల సాయం

స్నేహితుడి కుటుంబానికి లక్షరూపాయల ఆర్థిక సాయం అందజేస్తున్న బాల్య మిత్రులు

యాచారం, మే 6: నజ్దిక్‌సింగారం గ్రామంలో నర్సిరెడ్డి అనే నిరుపేద రైతుకు చెందిన రెండు పాడి ఆవులు ఇటీవల పిడుగు పాటుకు గురై మృత్యువాత పడ్డాయి. ఆవులు ఒకేసారి మృతి చెందడంతో అతను జీవనోపాధి కోల్పోయాడు. తన బాల్య మిత్రులు స్పందించారు. 1995-96సంవత్సరంలో తనతోపాటు కలిసి చదువుకున్న బాల్య మిత్రులు నర్సిరెడ్డికి చేయూతనిచ్చారు. లక్ష రూపాయలతో రెండు పాడి ఆవులను సోమవారం నర్సిరెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో జయేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, సురేందర్‌రెడ్డి, విజయ్‌కుమార్, కృష్ణయ్య తదితరులున్నారు.

ఆలయానికి రూ.2లక్షల విరాళం



షాబాద్, మే 6: మండలంలోని సాయిరెడ్డిగూడ గ్రామంలోని మల్లన్న దేవాలయం పునర్నిర్మాణానికి దాతలు పెద్ద ఎత్తున విరాళాలు అందజేస్తున్నారు. సోమవారం నందిగామ మండల ఎంపీపీ ప్రియాంక భర్త శివశంకర్‌గౌడ్ తనవంతు